

## జోరుగా గణపయ్య లడ్డు వేలం పాటలు

నగరంలో తొమ్మిది రోజుల పాటు బొజ్జ గణపయ్యతోపాటు పూజలు అందుకున్న లడ్డు దక్కించుకునేందుకు పెద్ద ఎత్తున వేలం పాటలు నిర్వహించారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తుల సమక్షంలో ఈ వేలం పాటలు నిర్వహించారు. లడ్డు దక్కించుకున్న వారు భక్తి శ్రద్ధలతో, బ్యాండు మేళాలతో ఇంటికి తీసుకుపోయారు.

-వరంగల్ వాయిస్, కరీమాబాద్


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 86 గురువారం | 28 సెప్టెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5


# కారులో కుదుపులు





## ఎమ్మెల్యేలు వర్సెస్ ఎమ్మెల్సీలు

- రంగంలోకి కేటీఆర్..
- వర్గపోరుకు చెక్ పెట్టేందుకు సరికొత్త వ్యూహం
- గౌరవ పదవులు ఇస్తామంటూ బుజ్జగింపు
- బీఆర్ఎస్ విజయానికి కలిసి పనిచేయాలని సూచన
- కష్టపడి పనిచేసినవారికి సముచిత స్థానం
- ఉమ్మడి జిల్లా అసంతృప్త నేతలకు కేటీఆర్ అభయం



అధికార బీఆర్ఎస్ ముచ్చటగా మూడో సారి విజయం సాధించేందుకు పక్కా వ్యూహంతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసిరింది. ఇంతవరకు బాగానే ఉన్నా.. బీఆర్ఎస్ అధినేత టికెట్ల ప్రకటనతో పార్టీలో వర్గపోరు తారాస్థాయికి చేరింది. ఒకటి, రెండు స్థానాలు మినహా మిగతా అన్నీ స్థానాల్లో సిట్టింగ్ లకే సీట్లు కేటాయించారు. దీంతో టికెట్ ఆశించి భంగపడిన వారు తమ సొంత పార్టీ నేతలపైనే బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు. అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రంగంలోకి దిగారు. అసంతృప్తులకు గౌరవ పదవులు ఇస్తామంటూ బుజ్జగిస్తున్నారు. బీఆర్ఎస్ విజయానికి కలిసి పనిచేయాలని సూచిస్తున్నారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం కలిపిస్తామని అభయం ఇస్తున్నారు. అయితే, మంత్రి కేటీఆర్ పదవుల ఎర ఏ మేరకు పనిచేస్తుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

- వరంగల్ వాయిస్ ప్రత్యేక ప్రతినిధి

వివరాలు 2లో..

3లో



## బతుకమ్మ ఆట, పాటలతో ధూంధాం..

కదం తొక్కిన మధ్యాహ్న భోజన కార్మికులు

9వ రోజుకు చేరిన సమ్మె

## గంజాయి స్మగ్లర్ల అరెస్టు

పోలీసుల అదుపులో మైనర్ బాలుడితో సహా ముగ్గురు



2లో..

8లో



## ఆరు గ్యారెంటీలు కాదు.. ఆరుగురు సీఎంలు


అధికారం కోసం కాంగ్రెస్ అడ్డదారులు

వారికి ఓటు వేస్తే మళ్లీ కరువు, కాటకాలే..

ఎవరెన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ కేసీఆర్‌దే

మంత్రి హరీష్ రావు

# కారులో కుదుపులు



**ఎమ్మెల్యేలు వర్సెస్ ఎమ్మెల్సీలు**
**రంగంలోకి కేటీఆర్..**
**వర్గపోరుకు చెక్ పెట్టేందుకు సరికొత్త వ్యూహం**
**గౌరవ పదవులు ఇస్తామంటూ బుజ్జగింపు**
**బీఆర్ఎస్ విజయానికి కలిసి పనిచేయాలని సూచన**

**వరంగల్ వాయిస్ ప్రత్యేక ప్రతినిధి :** ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 12 నియోజకవర్గాలు ఉండగా అందులో ములుగు మినహా మిగిలిన 11 స్థానాల్లో బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలే అధికారంలో ఉన్నారు. వీటిలో రెండు సీట్లు మినహా మిగిలినవన్నీ సిట్టింగ్ లకు కేటాయించారు. అయితే, ఎన్నికల నోటిఫికేషన్ వస్తే కొన్ని స్థానాల్లో సిట్టింగ్ లను మారుస్తారని అప్పుడు టికెట్ తమకే దక్కుతుందని పలువురు ఎమ్మెల్సీలు ఆశగా ఎదురు చూశారు. సిట్టింగ్‌లకే సీటు ప్రకటన తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో రాజకీయాలు ఒక్క సారిగా వేడెక్కాయి. టికెట్ పై ఆశలు పెంచుకున్న ఎమ్మెల్సీలు, సిట్టింగుల మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకోవడంతో పార్టీ పరువు బజారున పడే పరిస్థితి నెలకొంది. నువ్వెంత అంటే.. నువ్వెంత అనే స్థితికి వారు చేరుకోవడంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రంగప్రవేశం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అసంతృప్తుల విషయంలో ఆయన ఆచితూచి అడుగులు వేస్తున్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో అందరి సేవలను వినియోగించుకోవాలని భావిస్తున్నందున మధ్యే మార్గంగా రాజీ కుదిర్చే ప్రయత్నం చేస్తున్నారు.

**జనగామ జంగ్ చల్లారేనా..?**



బీఆర్ఎస్ అధిష్ఠానం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న సీట్లపై సీఎం కేసీఆర్ దృష్టి సారించారు. అసంతృప్తులను బుజ్జగించేందుకు మంత్రులు కేటీఆర్ రంగంలోకి దిగారు. ఆయా నియోజకవర్గాల్లోని నేతలతో కేటీఆర్ మంతనాలు చేస్తున్నారు. వారికి ఏదో ఒక హామీని ప్రకటిస్తూ బుజ్జగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో జనగామ నియోజకవర్గ టికెట్ కోసం ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, పల్లా రాజేశ్వరరెడ్డి మధ్య కుమ్ములాటలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మంత్రి కేటీఆర్‌తో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సమావేశమయ్యారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇవ్వకపోతే.. కేసీఆర్ ఎవరికి టికెట్ ఇస్తే ఆ నేతకు సహకరించాలని మంత్రి కేటీఆర్ ముత్తిరెడ్డితో చెప్పినట్లు తెలుస్తోంది. ప్రత్యామ్నాయంగా పార్టీలో గౌరవ పదవులు ఇస్తామని అభయమిచ్చినట్లు సమాచారం. దీనిని బట్టి జనగామ టికెట్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, కేటీఆర్‌తో మాట్లాడిన తర్వాత ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జనగామ అసెంబ్లీ టికెట్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. జనగామ బీఆర్ఎస్ టికెట్‌పై సీఎం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని ప్రకటించారు. ఏ నిర్ణయం తీసుకున్నా వారి ఆదేశాల మేరకు పనిచేస్తానంటూ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పేర్కొన్నారు. అయితే ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని టీఎస్ఆర్ టీసీ చైర్మన్‌గా నియమించే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది. అసంతృప్తులను బుజ్జగించేపనిలో పడిన కేటీఆర్ మంత్రం ఏ మేరకు పనిచేస్తుందో వేచిచూడాల్సిందే..



**ఘన్‌పూర్‌లో గడబిడ తగ్గేనా..**

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజయ్య, కడియం శ్రీహరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇరువురి మధ్య మాటల తూటాలు పేలాయి. ఎన్నికల ముందు కూడా పరిస్థితి ఇలాగే ఉంటే ఈ నియోజకవర్గంలో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదముందని భావించిన మంత్రి కేటీఆర్ ఈ ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. ఇకపై స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో వర్గ విభేదాలు లేకుండా పనిచేయాలని ఈ ఇద్దరు నేతలకు సూచించారు. సయోధ్యలో భాగంగా కడియం శ్రీహరి అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతు అందించి, పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజయ్య చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, రాజయ్యకు పార్టీ అండగా ఉంటుందని, ఆయనకు సముచితమైన స్థానం కల్పిస్తామని మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్‌గా స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్యను నియమించే అవకాశమున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే కార్యకర్తల ఒత్తిడి మేరకు రాజయ్య పోటీలో ఉండే అవకాశం ఎక్కువగా కనిపిస్తుంది.

**మహబూబాబాద్‌లో**



**తక్కళ్లపల్లి వర్సెస్ శంకర్ నాయక్..**

మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్‌లో పోలీసు కేసుల పర్వం కొనసాగుతోంది. దీంతో సయోధ్య లేదు.. సమరమేనన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. దీంతో పార్టీ శ్రేణుల్లో గందరగోళం నెలకొంది. ప్రజాప్రతినిధుల అనుయాయులుగా ఆధిపత్య రాజకీయాలకు అగ్రభాగాన నిలిచిన వారిపై కేసుల నమోదు ఆయా గ్రూపుల నేతలకు మింగుడు పడడం లేదు. మానుకోట గులాబీ దళంలో సిట్టింగ్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు వర్గీయుల ముఖ్య నేతలపై పరస్పరం పోలీసు కేసుల ముళ్లు గుచ్చుకోవడం రాజకీయంగా చర్చనీయాంశ మవుతోంది. ఎమ్మెల్యే వర్సెస్ ఎమ్మెల్సీ వర్గపోరులో వారే తెల్చుకుంటే సరిపోయేదని, ద్వితీయస్థాయి నేతలపై కక్ష సాధింపు చర్యలు ఎంతవరకు సమంజసమన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికే అటు స్టేషన్ ఘన్‌పూర్, ఇటు జనగామ నియోజకవర్గాల్లో అసంతృప్తులకు పదవుల ఎర వేసి పార్టీని గాడిన పడేలా చేసిన మంత్రి కేటీఆర్ మహబూబాబాద్ పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌కు ఎదురే ఉండదని భావిస్తున్న తరుణంలో ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడిపై కేసు.. ఆపై ఎమ్మెల్సీ ప్రధాన అనుచరుడిపై మరో కేసు నమోదు ఈ నియోజకవర్గంలో నివురుగప్పిన నిప్పులా గ్రూపు రాజకీయాలు కొనసాగుతున్నాయి. ఈ నిప్పును ఆర్పేందుకు అధిష్ఠానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే. మహబూబాబాద్ నియోజకవర్గ విషయంలోనూ స్వయాన కేటీఆర్ జోక్యం చేసుకోవడంతో సీటు ఆశించి భంగపడిన ఎంపీ మాలోతు కవిత సైతం మౌన ముద్రదాల్చారు.

**భూపాలపల్లిలో అసమ్మతి సెగలు..**

బీఆర్ఎస్‌లో అసమ్మతి సెగలు చల్లారడం లేదు. భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సీటుపై దృష్టి పెట్టిన నేతల మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటోంది. తొలి జాబితాలోనే భూపాలపల్లి టికెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి అధిష్ఠానం ఖరారు చేసింది. ఇదే సీటుపై కన్నేసిన మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిని సీఎం కేసీఆర్ స్వయంగా బుజ్జగించటంతో ఇక అసమ్మతికి ఫుల్‌స్టాప్ పడిందని అందరూ భావించారు. ఇదే క్రమంలో మధుసూదనాచారి తనయుడు సిరికొండ ప్రశాంత్ అసమ్మతి గళం వినిపిస్తుండటం గులాబీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తనకు పార్టీ నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని ప్రశాంత్ పట్టుబడుతున్నారు. లేదంటే ఇండిపెండెంట్ గానైనా బరిలో దిగుతానని ఆయన ప్రకటించటం కలకలం రేపుతోంది. ఓట్లు చీలి పార్టీకి ఎక్కడ నష్టం వాటిల్లుతుందోనని టెన్షన్ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. మరో వైపు ఎమ్మెల్యే కుమారుడు గౌతమ్‌రెడ్డి చేస్తున్న పొలిటికల్ వార్ హాట్ టాపిక్‌గా మారింది. తండ్రి గెలుపు కోసం ఆయన సరికొత్త వ్యూహాలు రచిస్తూ సిరికొండ వారసుడిని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నం చర్చనీయాంశమైంది.

**తూర్పులోనూ అసంతృప్తులే..**

తూర్పు నియోజకవర్గ టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపనేనికి నరేందర్ కు కేటాయించారు. అయితే, ఆయనపై స్థానికంగా వ్యతిరేకత ఉందని, ఆయనకు ఈ సారి టిక్కెట్ కేటాయించవద్దని 13 మంది కార్పొరేటర్లు, పార్టీ నేతలు సమావేశమై తీర్మానించారు. ఆయనను మార్చకపోతే ఓడించి తీరుతామని శపథం చేశారు.

## తొలి అరుణ కిరణం

తొలి పొద్దులో తొలి అరుణ కిరణమై
ప్రపంచలోని సమస్త సమాచారాన్ని
మన ముంగిటకి చేరవేస్తున్న
పాత్రికేయులకి వందనాలు..!

నాలుగో స్తంభంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడుతు
ఊపర్ షేర్వాణి, అందర్ పరేషానీ' చందంగా
బ్రతుకు బండి సాగిస్తున్న
పాత్రికేయులకి వందనాలు..!

రాత్రనక, పగలనకా కష్టపడుతూ...
సామాజిక స్పృహ, అంకితభావం, నైతిక విలువలతో
పాత్రికేయ వృత్తికి వన్నె తెస్తున్న
పాత్రికేయులకి వందనాలు..!


కదిలే కాలంతో పరుగెత్తుతూ
పండుగ పబ్బం అనేవి లేకుండా
దళారుల అఘాయిత్యాలకు
అదరకుండా.. బెదరకుండా
నిజాలను నిర్భయంగా మోసుకొస్తున్న
పాత్రికేయులకి వందనాలు..!

గుండె నిండా బాధలు పెట్టుకున్న చెదరని
చిరునవ్వుతో
ముందుకు సాగుతున్న ఓ అద్భుత రథ సారధి
మీ ప్రయాణం నిత్యనూతన చైతన్యంతో,
సంతోషాలతో సాగిపోవాలని కోరుకుంటూ...



**శ్రీమతి మంజుల పత్తిపాటి**
కవయిత్రి, సెల్ 9347042218

## విజయవంతంగా కార్డియాక్ వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో వారం రోజుల పాటు నిర్వహించనున్న ఉచిత కార్డియాక్ వైద్య శిబిరం గురువారం నాలుగో రోజుకు చేరుకుంది. ప్రజలనుంచి మంచి స్పందన లభిస్తుందని సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఆర్.మాధవి వెల్లడించారు. ఉచితంగా కన్సల్టేషన్ తోపాటు ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షను ఉచితంగానే నిర్వహిస్తున్నామన్నారు. వీటితోపాటు అతి తక్కువ ధరలో కార్డియాక్ పరీక్షలు కూడా చేస్తున్నామని తెలిపారు. ఐదుగురు సీనియర్ కార్డియాలజిస్టులచే విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఆర్.మాధవి, డాక్టర్ ఆర్.శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ 40 సంవత్సరాలు దాటిన వారు ఊబకాయస్తులు, జంక్ ఫుడ్ తినే వారు తప్పని సరిగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డైటీషన్ సూచన మేరకు భోజన అలవాట్లు మార్చుకోవాలన్నారు. 4వ రోజు 86మందికి పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పోలా నటరాజ్, సీటీ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్, అక్షయ, శిరీష పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని వరికోల్ గ్రామంలో గురువారం పరకాల శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో ఏపీఎల్ హెల్త్ కేర్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టుమిషన్ శిక్షణా కేంద్రం, గ్రామంలో రూ.3కోట్ల 90లక్షలతో వరికోల్ నుంచి హైబోత్ పల్లి, వరికోల్ నుంచి చర్లపల్లి వరకు నూతనంగా నిర్మాణం చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోడిపాక సుమలత కరుణాకర్, ఎంపీపీ మార్చ అనసూయ రవీందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు, కన్వీనర్లు, సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధు ప్రజా ఆశీర్వాద యాత్ర



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ప్రజా ఆశీర్వాద యాత్ర మహాముత్తారం మండలం యమన్ పల్లిలో 4వ రోజు పాదయాత్ర ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంలో పుట్ట మధుకర్ తో కలిసి పాదయాత్రలో మహాదేవపూర్ బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు , పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, మహదేవ పూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, నియోజక వర్గం సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్, నాయకులు తడాకల రమేష్ , కురతొట శ్రీ హరి , రేవెల్లి రాజశేఖర్, దుర్గం విక్రమ్ పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## సర్పంచ్‌కు బీఆర్ఎస్ నేతల పరామర్శ



**వరంగల్ వాయిస్, నడికూడ :** స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు తండ్రి ఊర రాజేశ్వర్ రావు నిన్న సాయంత్రం మృతి చెందగా గురువారం వారి భౌతిక కాయాన్ని నడికూడ మండల బీఆర్ఎస్ నాయకులు సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు కోడెపాక కరుణాకర్, మచ్చ రవీందర్, సుధాటి వెంకటేశ్వర్ రావు, తిప్పర్తి సాంబశివ రెడ్డి, పర్నెం తిరుపతి రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పోచంపల్లి రఘుపతి, కంఠాత్మకూర్ గ్రామ సర్పంచ్ రేకుల సతీష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. నడికూడ సర్పంచ్ ఊర రవీందర్ రావు తండ్రి ఊర రాజేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాలవేసి, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు నివాళు లర్పించారు. ఆయన వెంట రైతు నాయకులు వరికెల కిషన్ రావు, లోకాటి నగేష్, వెంకటేష్, నగేష్, ఇటీకాల నర్సింగరావు, నేరుగొమ్ముల ప్రభాకర్, వేణు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జయంతిని దేశ రక్షణ దినంగా ప్రకటించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భగత్ సింగ్ జయంతిని దేశ రక్షణ దినంగా ప్రకటించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, సౌత్ మండల కార్యదర్శి నోముల కిషోర్ అన్నారు. భగత్ సింగ్ 116వ జయంతిని పురస్కరించుకొని గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మంద సంపత్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు బ్రిటీష్ పాలనను వ్యతిరేకిస్తూ స్వాతంత్ర ఉద్యమంలో ఉవ్వెత్తున ఎగిసిన ఎర్ర యువ కిరణం భగత్ సింగ్ అని వారు అన్నారు. భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతీ యువకులకు చేస్తున్న అన్యాయాలపై, కాలరాస్తున్న హక్కులపై డీవైఎఫ్ఐ పోరాటం చేస్తుందన్నారు. అనంతరం నోముల కిషోర్ మాట్లాడుతూ పిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి తన ప్రాణాల్ని సైతం అర్పించిన షాహిద్ భగత్ సింగ్ జీవిత చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. యావత్ భారతదేశ యువతకు స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలిగించదగ్గ భగత్ సింగ్ జీవితం ఆదర్శవంతమైందని అన్నారు. ఆయన ఆశయ సాధనలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. గురువారం షాహిద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా 20మంది యువత జీవన్ వలంటరీ బ్లడ్ సెంటర్ రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనీల్, పల్లకొండ శ్రీకాంత్, అనంతగిరి దేవేందర్, రవీందర్, సదానందం, చేరాలు, సంపత్ పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆట, పాటలతో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వంట కార్మికులు తమ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని వినూత్న నిరసనలో భాగంగా బతుకమ్మ ఆటల పాటలతో నిరసన తెలిపారు. హనుమకొండ ఏకశిలా పార్క్ వద్ద తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఆధ్వర్యంలో 9వ రోజు సమ్మెలో భాగంగా వంట కార్మికులు ఈ వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని, గౌరవ వేతనం వంట కార్మికులకు రూ.3వేలు జూలై నుంచి అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటన చేసినా ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదన్నారు. అప్పుల పాలై వంట చేస్తూ నానా ఇబ్బందుల పాలైతున్నామని తెలిపారు. సమ్మె తొమ్మిది రోజుల పాటు కొనసాగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం తమను పట్టించుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని జిల్లా అధ్యక్షుడు ధర్మల రామ్మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గడ్డం లలిత, విజయ, కవిత, రమా, జనగాని లక్ష్మి, ఐలయ్య, పద్మ, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పయ్యావుల



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల ప్రవీణ్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే అయ్యప్ప రెడ్డి గురువారం మహబూబాబాద్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ గత ఐదేళ్లుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని అన్నారు. యువత సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పచెప్పినందుకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని తెలియజేశారు.

## ఆదర్శ కాలనీ గణనాథుడి లడ్డు దక్కించుకున్న తూడి విద్యాసాగర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, నయీంనగర్:** 53వ డివిజన్ లోని ఆదర్శ కాలనీలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పూజా కార్యక్రమాలు అందుకున్న పవిత్రమైన గణనాథుడి లడ్డు వేలం పాట బ్రహ్మశ్రీ నిమ్మటూరి వేణుగోపాల్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జరిగింది. వేలం పాటలో తూడి విద్యాసాగర్ రెడ్డి రూ.15,444లకు ఆ లడ్డూ చేజిక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఆదర్శ గజాణన మండలి సభ్యులు దొండపాటి వేణుగోపాల్ రెడ్డి, పరికిపండ్ల వేణు, నరసింహస్వామి, సుందర్ రావు, కుమారస్వామి, తిరుపతిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రామ్ రెడ్డి, పున్నం శ్రీను, రమేశ్, చంద్రమౌళి, సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి, కిషోర్ గాంధీ, జగదీశ్వర్, జయపాల్, శ్యాంసుందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 5న కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలి

### జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని, అక్టోబర్ 5న జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. గురువారం తొర్రూరు మండలం కంటాయ పాలెం గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామ సొసైటీ సమావేశం సొసైటీ అధ్యక్షుడు కొండ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సోసైటి జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ హాజరై కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీ కోసం గొల్ల కురుమలు డీడీలు కట్టి నెలలుగా ఎదురుచూస్తున్న కూడా గొర్రెల పంపిణీ పూర్తి చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో నామమాత్రంగా ఆరు యూనిట్లు పంపిణీ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికే ఇప్పటికే జిల్లాలో 5000 మంది ఒక్కొక్కరికి 23,750 చొప్పున డీడీలు తీసి ఉన్నారని, వారితోపాటు మిగిలిన గొల్ల కురుమల అందరికీ రెండో విడత గొర్రెలు పంపిణీ కోసం ప్రభుత్వ సబ్సిడీ వెంటనే విడుదల చేయాలని అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్టోబర్ 5న కలెక్టరేట్ల ముందు జరిగే ధర్నాకు వేలాదిమంది గొల్ల కురుమలు హాజరై ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, దేగ కుమారస్వామి, బోర స్వామి, కొండ రాము, లక్ష్మణ్, తీరుగాని నరసయ్య, అమడగాని రాజమౌళి, ఆవుల హుస్సేన్, ఎర్నాయాకయ్య, రామసాని ఉపాయం, పాలాటి మల్లయ్య, గూడూరు ఆబోతు సాంబలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులను కాలరాస్తున్న బీజేపీ

## ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బత్తుల హైమావతి



**వరంగల్ వాయిస్, జనగామ :** అక్టోబర్ 5న బీజేపీని గద్దె దించాలని ఢిల్లీలో నిర్వహిస్తున్న ఐద్వా ర్యాలీని జయప్రదం చేయడానికి జనగామ జిల్లాలో నేడు రేపు 28,29 తేదీలలో ఐద్వా జీప్ జీతాను జనగామ పట్టణంలో ప్రారంభించారు. ఈ జీప్ జాతాను గురువారం ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల హైమావతి జెండా ఊపి ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల మీద హింస, హత్యలు, అత్యాచారాలు దాడులు పెరిగాయన్నారు. ముఖ్యంగా మైనర్ బాలికలపై హత్యలు, అత్యాచారాలు పెరిగాయని, ఉత్తర ప్రదేశ్ అత్యాచారాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల స్వేచ్ఛ, స్వాతంత్రాలపై బతుకుదెరువుపై ముందడుగు లేనివిధంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఏమి మాట్లాడాలి, ఏ ఆహారం తినాలి, ఏ బట్టలు కట్టుకోవాలి, ఎంతమంది పిల్లల్ని కనాలని బీజేపీ నాయకులు శాసిస్తున్నారని మండిపడ్డారు. అత్రాస్ ఘటన భారతదేశాన్ని కుదిపేసిన సంగతి మనం చూసామని, మణిపూర్ మారణ హోమం ఘటన ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్టను మంట కలిపిందన్నారు. ఈ ఘటనలపై నోరు విప్పని మోడీ, బీజేపీ ప్రభుత్వం హఠాత్తుగా మహిళలపై ప్రేమతో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు గుర్తుకొచ్చిందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చే ముందు మేనిఫెస్టోలో మహిళా రిజర్వేషన్ బిల్లును పెట్టిందని కానీ, 9 సంవత్సరాల్లో మహిళా బిల్లు గుర్తుకు రాలేదన్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముగింపు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి, ద్రాక్ష లాగా తక్షణమే అమలు చేయకుండా జనగణన నియోజకవర్గాల పునర్విభజన తర్వాత బిల్లు అమల్లోకి వస్తుందని చెప్పటం యిలా మోసం చేయడ మే అన్నారు. అక్టోబర్ 5న ఢిల్లీలో జరిగే ఐద్వారా ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జాత జనగామలో ప్రారంభమై లింగాల ఘన్ పూర్, దేవరప్పుల, పాలకుర్తి, జఫర్ గఢ్, స్టేషన్ ఘన్ పూర్ నుంచి ఇప్పగూడం చేరుకోనుంది. ఈ జాతాలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, జిల్లా కార్యదర్శి ఎండి షబానా చీర రజిత ప మోకు భవాని బి అంజమ్మ పందిళ్ళ కళ్యాణి డి రాములమ్మ ఎం జయ.ఎర్ర రజిత శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో రూ.41,216లకు లడ్డు దక్కించుకున్న ఎండీ నయిాముద్దీన్





**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరం లోని 41వ డివిజన్ రంగశాయిపేటలోని శ్రీ మార్కండేయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మతాలకతీతంగా లడ్డు రెండోసారి వేలం పాటలో రూ.41,216లకు ఎండీ నయిమోద్దిన్ దక్కించుకున్నారు. మార్కండేయ యూత్ సభ్యులు, పద్మశాలి కులస్తులందరూ నయాముద్దీన్ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా గణపతి ఆశీస్సులు ఉండాలని ఆ గనణాథుడిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కేదాసి రాజేష్, వనం రామకృష్ణ, పరికిపండ్ల సుధీర్, కూరపాటి నాగరాజు, బలభద్ర దయాకర్, గుండు ప్రశాంత్, కేదాసీ శ్రావణ్, వరుణ్, పరిపాల అనిల్, మణికంఠ, రామ ,లవ్కిక, గుండు వంశీ, వనం గణేష్, ప్రాపుల్, కృష్ణ, స్వామి, రాజేష్, బొమ్మెర వినోద్ కుమార్, గంగుల సతీష్, రోషన్, శ్రీధర్, సాయి, వివేక్, అఖిల్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ సేవలు మరువలేనివి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కరీమాబాద్ సీపీఎం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 116వ జయంతిని పూలమాలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రామస్వామి, గున్నాల ప్రభాకర్, ఉపేందర్, దివ్య, జుబేదా, యాకూబ్ పాషా, రాఘవరెడ్డి, పెంటయ్య, మహబూబ్, మురళి, రాజ్ కుమార్, రాజమణి, ఇస్మాయిల్, రవీందర్, మల్లేశం, సరిత, సూరయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్వర్గీయ భగత్ సింగ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు జంగం ప్రభాకర్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ లో భగత్ సింగ్ విగ్రహానికి టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ భగత్ సింగ్ భారత స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప నాయకుడు, మేధావి అని కొనియాడారు. 23సంవత్సరాలకే భారత స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు. భగత్ సింగ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగం ప్రభాకర్, సందెల లాజర్, ఆకోజు జగన్నాథ చారి, ఎండీ గౌస్, సింగ్ కొగీల, యాకూబ్, కళింగ రావు, ఎండీ ఉస్మాన్, ఎండీ అహ్మద్, చంద్రమౌళి, లక్ష్మి, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మారవి భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన దేశానికి చేసిని సేవలను కొనియాడారు. భగత్ సింగ్ యూత్ అధ్యక్షుడు కొండరాజు, ఆడెపు రాజేశ్వర్, సీహెచ్ రాజమౌళి, ఏ.గణేష్, నీలం వినీత్, మొదలగు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# తండ్రిని గొడ్డలితో నరికి చంపిన కొడుకు

**వరంగల్ వాయిస్, ములుగు :** జిల్లాలో విషాదఘటన చోటు చేసుకుంది. మద్యానికి బానిసైన తండ్రి తరచూ కొడుకును మందలించినందుకు కన్నతండ్రినే ఆ కొడుకు కడతేర్చాడు. ఈ విషాద సంఘటన వాజేడు మండలం పేరూరు గ్రామ పంచాయతీలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బంధం రాములు(50) మద్యానికి బానిసై తరచూ భార్య నాగచంద్ర, కొడుకు నరేశ్‌ను తిడుతుండేవాడు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి మద్యం మత్తులో వచ్చి తిట్టడంతో కోపోద్రిక్తుడ్కెన నరేశ్ గొడ్డలితో తండ్రి తలపై నరకడంతో రాములు మృతి చెందాడు. నరేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాములు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# మోరంచపల్లి వరద బాధితులకు చెక్కులు

## అధికారుల సమక్షంలో అందచేసిన ఎమ్మెల్యే



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జిల్లాలోని మోరంచపల్లి వరద ప్రమాద బాధితులకు ప్రభుత్వం రూ.50లక్షల పరిహారం మంజూరు చేసింది. గురువారం మోరంచపల్లి గ్రామంలో సర్పంచ్ లకిడె కమలాబాయి వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా హాజరయ్యారు. ప్రభుత్వం అందించిన రూ. 50లక్షల నుంచి ఒక్కో కుటుంబానికి రూ.15వేలు చొప్పున గ్రామంలోని సుమారు 330 మందికి చెక్కులు పంపిణీ చేశారు. అలాగే వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున చెక్కులు అందజేశారు. అదేవిధంగా మోరంచ వరద ఉధృతికి గ్రామంలోని రోడ్లు తెగిపోగా, గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లా కలెక్టర్ రూ.30లక్షలు మంజూరు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. వరదల్లో బర్రెలు మృతి చెందగా ఉపాధి కోల్పోయిన కుటుంబాలను ఆదుకుంటామని, బాధిత కుటుంబాలకు బర్రెలు కొనుగోలు చేసి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ 20 చెంచు కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఎకరం స్థలం కొనుగోలు చేసి ఆర్‌డీటీ సంస్థ ద్వారా ఇండ్లు కట్టించి ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.10వేల చెక్కులను ఇంటింటికీ పంపిణీ చేశామని, గ్రామస్తులకు నిత్యావసర సరుకులు అందించినట్లు తెలిపారు. ప్రతి ఇంటికి మిక్సీ, గ్రైండర్, కుక్కర్లను అందజేశామని, జీఎంఆర్ ట్రస్టు ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి రూ.4వేలు ఆర్థిక సాయం, ఎస్సీ, ఎస్టీలకు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని, గ్రామంలోని 200 నిరుపేద కుటుంబాలకు గ్యాస్ స్టౌవ్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఇంతచేసినా ప్రతిపక్షాలు విమర్శించడం సరికాదన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ, ఎంపీపీ లావణ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని నర్సింగరావు, గణపురం పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత పుస్తకాల పంపిణీ




**వరంగల్ వాయిస్, నయీంనగర్ :** నగరంలోని 53వ డివిజన్ ఆదర్శ కాలనీలో జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సూర్యకిరణ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కాలనీ భక్తులకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు తూడి విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడానికి భగవద్గీత పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పోటీ నిర్వహించి బహుమతులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, విగ్రహ దాత తౌటం నరసింహస్వామి, వనజ దంపతులు, అధ్యక్షులు దొండపాటి వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, ఆదర్శగజానన మండలి సభ్యులు సుందర్ రావు, కుమారస్వామి, తిరుపతి రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రామిరెడ్డి, పొన్నం శ్రీను, పైడిపాల రమేష్,చంద్రమౌళి, కిషోర్ గాంధీ మరియు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో కుమారి సహస్ర కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతలను ఆకట్టుకున్నది.

# రోడ్డు పనులు ప్రారంభం



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని వెంకటాపూర్, నాగారం గ్రామాలలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా రూ.2కోట్ల 24 లక్షలతో వెంకటాపూర్ నుంచి లక్ష్మీపురం, రూ.1కోటి 80 లక్షలతో నాగారం నుంచి మల్లక్కపేట, రూ.1కోటి 40లక్షలతో నాగారం నుంచి పైడిపల్లి వరకు నూతనంగా నిర్మించనున్న బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

## 23వ రోజుకు చేరుకున్న విద్యార్థుల నిరాహార దీక్షలు



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ పీహెచ్ డీ అడ్మిషన్ లలో వీసీ రమేష్, రిజిస్ట్రార్ లు శ్రీనివాసరావు, డీన్స్ అవినీతి అక్రమాలు జరగాయని విద్యార్థులు 23రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, యూనివర్సిటీ లను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ లో విద్యార్థులు 23రోజులుగా పీహెచ్ డీ కేటగిరీ-2 అడ్మిషన్లపై న్యాయ విచారణ జరిపించాలని, దీక్షలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమని అన్నారు. ప్రభుత్వం ఇలానే నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. 23వ రోజు దీక్షలకు కేయూ రిటైర్డ్ ప్రొ.కూరపాటి వెంకట నారాయణ సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో ఆరేగంటి నాగరాజు, మట్టెడ కుమార్, నిమ్మల రాజేష్, బొట్ల మనోహర్, అంకిల్ల శంకర్, ఎండీ పాషా, కేతపాక ప్రసాద్, కాయిత నాగరాజు, టి.రమేష్, అమర్, సాయి, విజయ్, ప్రశాంత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం

## జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కమలాపురం రమేష్



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** గ్రామ అభివృద్ధి కోసం నీవు ఎన్ని నిధులు తెచ్చావో..నీ ఎమ్మెల్యే ఎన్ని ఇచ్చాడో.. మీ కేసీఆర్ ఎన్ని నిధులు ఇచ్చాడో గ్రామ ప్రజల సమక్షంలో తేల్చుకుందాం, దమ్ముంటే చర్చకు రావాలని జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు కమలాపురం రమేష్ సవాల్ విసిరారు. గురువారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కమలాపురం రమేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికార పార్టీ అభ్యర్థిని సర్పంచిగా చేస్తే అధిక నిధులు తెచ్చి ఆదర్శంగా అభివృద్ధి చేస్తానంటే ప్రజలు నమ్మి ఏకగ్రీవ సర్పంచిగా బీరం శ్రీలత రామకృష్ణారెడ్డిని గెలిపించారన్నారు. గెలిచినప్పటి నుంచి గ్రామంలో ఉండకుండా సొంత పనుల కోసమే పట్టణంలో ఉంటున్నావు తప్ప ఏ రోజైన గ్రామ అభివృద్ధి కోసం పని చేశావా అని ప్రశ్నించారు. గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో తప్ప మీ ఎమ్మెల్యే గానీ, సీఎం కేసీఆర్ గానీ చిల్లి గవ్వ ఇవ్వలేదని ఆయన దుయ్యబెట్టారు. గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులను బినామీ బిల్లులతో నిధులు స్వాహా చేయాలని చూస్తే ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసిన విషయం మరిచారా అని ప్రశ్నించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద వచ్చిన నిధులతోనే డంపింగ్ యార్డులు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటిక, సిమెంట్ రోడ్లు వేశారు. మీ జేబులో నుంచి పెట్టి గ్రామాన్ని అభివృద్ధి చేసినట్టు తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు తరిమికొట్టే సమయం ఆసన్నమైందన్నారు. అధికారం అడ్డుపెట్టుకొని మీరు చేస్తున్న దౌర్జన్యాలు, దోపిడీలను ప్రజలకు తెలియజేస్తామని జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించాలని తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పరకాల అధ్యక్షుడు ఎంపీటీసీ బీరం రజనీకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ జనగాం ప్రభాకర్, మండల ఉపాధ్యక్షుడు చిదిరాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు కందికొండ రఘుపతి, సీనియర్ వార్డు సభ్యులు ఓరుగంటి కర్ణాకర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు పోరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి బుచ్చిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# కడిపికొండలో వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, కాజీపేట :** గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం 45వ డివిజన్ పరిధిలోని కడిపికొండ గ్రామంలో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికుల సంక్షేమ మండలి ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యరీత్యా వైద్య శిబిరాలు నిర్వహించి 50మంది కార్మికులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న వైద్య శిబిరాన్ని డివిజన్ పరిధిలోని కడిపికొండ, రాంపేట, తరాలపెల్లి, కుమ్మరిగూడెం, అయోధ్య పురం గ్రామాల కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రమశక్తి అవార్డు గ్రహీత బస్కే దశరథం మాట్లాడుతూ హెల్త్ క్యాంపులను జిల్లాలోని మండల కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని కార్మికులు హెల్త్ కేంపురం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త బోధనలు అనుసరణీయం




## తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మిలాద్-ఉన్-నబీ సందర్భంగా శంభునిపేట జంక్షన్ లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త బోధనలైన శాంతి, కరుణ, ధార్మిక చింతన, దాతృత్వం, ఐకమత్యం, సర్వ మానవ సమానత్వం ప్రపంచమంతా వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తదనంతరం తవక్కల్ వెల్ఫేర్ సొసైటీ జబ్బార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని ముస్లిం సోదరీమణులకు వస్త్రాలను అందించారు.

తదనంతరం శంభునిపేటకు చెందిన అమీర్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి హాజరై రక్తదానం చేసిన ప్రతిఒక్కరిని అభినందించి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, కూడ డైరెక్టర్ మోడెం ప్రవీణ్, హైమత్, జబ్బార్, నజీర్, సలావుద్దీన్, ఫిరోజ్, ముక్తార్ మాలిక్, సల్మాన్ హాజరయ్యారు

# దేశం గొప్ప శాస్త్రవేత్తను కోల్పోయింది

## స్వామినాథన్ మృతికి కేసీఆర్, మంత్రుల సంతాపం



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** భారత హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మృతి పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. దేశ వ్యవసాయరంగం పెద్ద దిక్కును కోల్పోయిందని కేసీఆర్ అన్నారు. వ్యవసాయ రంగంలో స్వామినాథన్ వినూత్న పద్ధతులు చేర్చారు. స్వామినాథన్ కృషి వల్లే ఆహారాభివృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. రైతుల గుండెల్లో స్వామినాథన్ చిరస్థాయిగా నిలిచిపోతారని కేసీఆర్ పేర్కొన్నారు. భారతీయ హరిత విప్లవానికి జాతిపితగా కీర్తించబడే ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ గురువారం మధ్యాహ్నం కన్నుమూసిన సంగతి తెలిసిందే. భారత హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మరణం వ్యవసాయ రంగానికి తీరనిలోటు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ మృతిపట్ల మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, వేముల ప్రశాంతరెడ్డి, గంగుల కమలాకర్, జగదీవ్ రెడ్డి, మాజీకేంద్రమంత్రి ఎస్. వేణుగోపాలాచారి తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటన్నారు. స్వామినాథన్ మృతి చెందడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశం ఒక గొప్ప శాస్త్రవేత్తను కోల్పోయిందని వినోద్ కుమార్ అన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత స్వామినాథన్‌కే దక్కుతుందన్నారు. జీవిత కాలం మొత్తం రైతుల సంక్షేమం గురించి పరితపించిన మహా వ్యక్తి స్వామినాథన్ అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో అనేక నూతన ఆవిష్కరణలు చేస్తూ అనేక వరి వంగడాలను ప్రపంచానికి అందించిన మహా మేధావి స్వామినాథన్ అని వేణుగోపాలాచారి కొనియాడారు. దేశం సహా అనేక అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న వ్యక్తి స్వామినాథన్ అని గుర్తు చేశారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# తూర్పులో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం



## మాజీ మంత్రి కొండా సురేఖ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులు మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే మిలాద్-ఉన్ -నబీ పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రికొండా సురేఖ హాజరయ్యారు. కరీమాబాద్ (నానమీయా తోట), రంగశాయిపేట, పోచమ్మ మైదాన్, మండి బజార్, ఎల్ బీ నగర్, కరీమాబాద్ దర్గా, మర్చంట్ అసోసియేషన్, సార్డు డ్రైవింగ్ స్కూల్, ఉర్సు దర్గాల వద్ద నిర్వహించిన కార్యక్రమాలలో కొండా సురేఖ పాల్గొన్నారు. మొదటగా ముస్లిం సోదరీమణులు శాలువాతో ఆమెను సన్మానించారు. అనంతరం ముస్లిం మత పెద్దలతో కలిసి కొండా సురేఖ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కరీమాబాద్ ఉర్సు దర్గా పీఠాధిపతి నవీద్ బాబా, ఉబెద్ బాబా ను మర్యాదపూర్వకంగా కలవడంతో పాటు మండి బజార్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ తాహెర్ ను వారి ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ గతంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా నిలిచి ప్రతి మైనార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వెన్నుదన్నుగా ఉన్నామని తెలిపారు. ప్రతి గల్లీ కైనా, ప్రతి కాలనీకైనా నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన రోడ్లు, డ్రైనేజీలు తప్ప ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే ఏ ఒక్క పని చేసిన పాపాన పోలేదని విమర్శించారు. మళ్లీ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నేనే (కొండా సురేఖ) పోటీ చేస్తున్నాను, కాబట్టి కాంగ్రెస్ పార్టీ గెలుపు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై అహర్నిశలు శ్రమించాలని కోరారు. ఇప్పుడు ఎన్నికల సమయం దగ్గరకు వచ్చినందున ఓట్ల కోసం డబుల్ బెడ్ రూమ్, గృహలక్ష్మి పథకాలు, ముస్లిం మైనార్టీ లోన్లు, బీసీ బంధు పథకం ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని, అధికార పార్టీ నాయకులు చెప్పే దొంగ మాటలకు మోసాపోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొండా సురేఖ కోరారు. ఈ కార్యక్రమాలలో ముస్లిం మైనార్టీ సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొండా అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డలకు ముందే దసరా పండుగ

## ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**వరంగల్ వాయిస్, రేగొండ :** మండలంలోని రామన్నగూడెం, జూబ్లీ నగర్ గ్రామాల గిరిజన బిడ్డలకు పండగ ముందే పోడు భూముల పట్టాలను అందించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీపి కబురు అందించారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. రేగొండ మండలం రామన్నగూడెం తండా, జూబ్లీ నగర్ గ్రామాల గిరిజన బిడ్డలు సాగు చేస్తున్న పోడు భూములకు గురువారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవిష్ మిశ్రా, ఆర్డీవోలతో కలిసి అర్హులైన 120గిరిజన బిడ్డలకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్లు బానోతు బిక్య నాయక్, జంగిటి నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ గిరిజన రైతులు 20సంవత్సరాల నుంచి పోడు భూములను సాగు చేస్తూ జీవనం గడుపుతున్న గిరిజన బిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వం కృషి వలన పండుగ ముందే గిరిజనులకు పట్టాలను అందించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భూ సమస్య పరిష్కారం కోసం సబ్ కమిటీని నియమించి రామన్నగూడెం, తండా జూబ్లీ నగర్ గ్రామాల గిరిజన రైతులకు గ్రామంలో నూతనంగా మంజూరైన 123 మంది రైతులకు 142.06 ఎకరాల లావని పట్టాలను పంపిణీ చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. దసరా పండుగ ముందే గిరిజన బిడ్డలకు భూమి పండుగ కల్పించిన ప్రభుత్వం ఘనతేనన్నారు. గ్రామ అభివృద్ధి కోసంరామన్న గూడెం తండా గ్రామానికి నిధుల నుంచి రూ. 10లక్షలు ఎమ్మెల్యే గండ్ర నిధులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి , రేగొండ ఎమ్మార్వో సత్యనారాయణ స్వామి, ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, స్థానిక ఎంపీటీసీ శనిగరపు వెంకన్న, జిల్లా వ్యవసాయ శాఖ డైరెక్టర్ గంటా రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్, గోరి కొత్తపల్లి తహసీల్దార్ రవికుమార్, రిటైర్డ్ ఎంఈఓ పగడాల ఐలయ్య, సర్పంచ్ భిక్యా నాయక్, రైతు బంధు జిల్లా అధ్యక్షుడు హింగే మహేందర్, తదితరులు నాయకులు , అభిమానులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ రక్తదాన శిబిరం




**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో "మిలాద్ ఉన్ నబీ ముహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు (స.అ.వ ) సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పరకాల సూపరిండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అరుణ్ కుమార్ ప్రారంభించారు. బ్లడ్ మోటివేటర్ ఎస్.కె ముస్తఫా, ఎండీ సాదిక్ అలీ, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కొత్తకొండ అరుణ్ కుమార్ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సూపరిండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అరుణ్ కుమార్ రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 25యూనిట్ల రక్తాన్ని సేకరించి గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ బ్లడ్ సెంటర్ పరకాలకు ఇవ్వడం జరిగింది. రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్ కుమార్, కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువాల పృథ్వీ, మునిగాల రాంప్రసాద్, ఉప్పరపల్లి రాజ్ కుమార్, వసీం అక్రం, సాదిక్ అలీ, ఖదీర్ రాజా , అబ్దుల్ కలీం పాషా, ఫిరోజ్, సాంబ రాజు, ఇర్ఫాన్ షరీఫ్ , ఫిరోజ్ షరీఫ్, అరిఫ్, అబ్రార్, గౌస్, జీయ, సమీర్, రంజిత్, అఫ్తాబ్, సుల్తాన్ పాషా, ఆశ్వక్, కిషోర్, రాజు, ముస్తఫా, బత్తుల అన్ను, దేవిక, జుబెదా, సృజన, పాలకుర్తి విష్ణు, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తీక్, పరకాల బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొప్పూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం




**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** ఈనెల 30, శనివారం హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలంలోని కొప్పూర్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు కొప్పూర్ గ్రామానికి చెందిన సీని, నాటక దర్శకుడు డా.జి.కుమారస్వామి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని వచ్చిప్రతిమ రిలీఫ్ హాస్పిటల్ వరంగల్, డాక్టర్.జీకె ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కొప్పూర్ గ్రామానికి చెందిన ప్రజా సేవకులు గద్ద కుమారస్వామి(సింగరేణి విశ్రాంత ఉద్యోగి – గోదావరిఖని), యువజన నాయకుడు గద్ద తిరుపతి యాదవ్ సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న డా.బోయినపల్లి ప్రతిక్ కి, ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్ వైద్య బృందానికి , , గ్రామ సర్పంచ్ గద్ద రాజమణి యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు క్యాంపు ఉంటుందని, కొప్పూర్ గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, భవిష్యత్తులో ఆరోగ్య కొప్పూర్ గ్రామాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ శిబిరంలో ప్రాథమిక పరీక్షలతో పాటు గుండె, కాలేయం, కిడ్నీ సంభందిత మొదలగు ప్రత్యేక పరిక్షలు మందుల పంపిణీ, తీవ్రమైన వ్యాధులకు సలహాలు, సూచనలు వైద్యులు అందిస్తారని తెలిపారు. మొట్ట మొదటిసారి గ్రామంలో జరుగుతున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని నిర్వాహకులు డా.జి.కుమారస్వామి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9032942237 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## ముక్తార్ పాష వర్ధంతి సభను జయప్రదం చేయండి




**వరంగల్ వాయిస్, పోచమ్మ మైదానం :** ఐఎఫ్ టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే ముక్తార్ పాష 3వ వర్ధంతి సభను ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ రోడ్డు అన్నపూర్ణ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 30న నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ తెలిపారు. గురువారం నగరంలోని పోచమ్మ మైదానం జంక్షన్ లో ముక్తార్ పాష సంస్మరణ సభ పోస్టర్ ను ఐఎఫ్ టీయూతో పాటు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ముక్తార్ పాష విద్యార్థి దశ నుంచే విప్లవ భావాలు కలిగినవాడని, ఖమ్మం, వరంగల్ జిల్లాలో విప్లవ కార్మిక ఉద్యమాన్ని నిర్మించారని అన్నారు. రాష్ట్ర నాయకుడిగా, సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, గత మూడు సంవత్సరాల క్రితం కరోనా మహమ్మారి వల్ల మరణించారని ఆయన తెలిపారు. ఈ సంస్మరణ సభలో ఐఎఫ్ టీయూ జాతీయ అధ్యక్షుడు సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు ఆ రెల్లి కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ తో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొని ప్రసంగిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ సభను విజయవంతం చేయాలని వివిధ వర్గాల ప్రజలను ఆయన కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ లో కార్యక్రమంలో ఐఎఫ్ టీయూ జిల్లా నాయకులు బండి కుమార్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు బండి కోటేశ్వరరావు, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, శంకర్ లింగం, ఎండీ ఖాన్, ఎడ్ల రవి, మహిపాల్ రెడ్డి, ఉప్పుల రాజు, భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని యాచకుడి మృతి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ఓ యాచకుడు మృతి చెందిన సంఘటన తొర్రూరు మున్సిపాలిటీలో గురువారం చోటుచేసుకుంది. గత 30ఏళ్లుగా ఓ యాచకుడు వెలికట్టే, తొర్రూరు పరిసర ప్రాంతాల్లో బిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం యాచకుడు మృతి చెందాడన్న విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ పి సరస్వతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు సంఘటనా స్థలికి చేరుకొని పోలీస్ స్టేషన్, మెడికల్ డిపార్ట్మెంట్ వారికి సమాచారం అందించారు. యాచకుడి మృతదేహాన్ని తొర్రూర్ పోస్టుమార్టం సెంటర్ కు తరలించామన్నారు. అదేవిధంగా ఇన్ని రోజులు యాచకుడి బాగోగులు చూసుకున్న జేకే ఆటో మొబైల్స్ రామారావు, రామకృష్ణ థియేటర్ సర్వీసింగ్ కాంతయ్య యాచకుడి మరణ వార్త తెలుసుకొని కన్నీటి పర్వంతమయ్యారు. ఓ యాచకుడు మృతి పట్ల దిగ్భ్రాంతి గురైన వారిద్దరికీ చైర్మన్ రామచంద్రయ్య ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, వార్డు ఆఫీసర్ దేవేందర్, బిల్ కలెక్టర్ ప్రశాంత్, జవాన్ వెంకన్న, గూడెల్లి సోమయ్య, పల్ల వెంకన్న, రమేష్, ధర్మారం భిక్షం, భిక్షపతి, వెంకన్,న మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు గృహలక్ష్మి ఇవ్వాలి

### బీజేపీ నేత పెసరు విజయ్ చందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం ఇవ్వాలని పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలో రూరల్ అధ్యక్షుడు పుట్ట రవీందర్ ఆధ్వర్యంలో డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామంలో ఇంటింటికి వెళ్లి నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాలలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని, ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దాస్తుందని, ప్రతి ఒక్కరికి ఆ విషయం తెలియాలని అన్నారు. పరకాల నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డికి వ్యతిరేకత మొదలైందని, రాబోయే ఎన్నికల్లో కాషాయపు జెండా ఎగడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి పరకాల మండల ఇంచార్జి ఎర్రం రామన్న, మల్లకపేట శక్తి కేంద్ర ఇంచార్జి దోమల నాగేష్, మల్లకపేట బూత్ అధ్యక్షులు గురజాల రాజు, డెంగు నవీన్, హనుమకొండ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కొమ్మిడి మహేందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు చంద్రమౌళి, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ పరిధిలోని56వ డివిజన్ గోపాలపురం ఊర చెరువు వద్ద గల శ్మశాన వాటికను అభివృద్ధి చేసుకుంటున్న క్రమంలో అక్కడ గుడిసెలు వేసుకున్న సీపీఐ, సీపీఎం సభ్యులు ఒక్కసారిగా గౌడ కులస్తులపై దాడి చేయడం హేయమైన చర్య అని 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల వెంకట రమేష్‌గౌడ్ అన్నారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గౌడ కులస్తులకు 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. దాడిలో గాయపడిన గౌడ కులస్తు లు త్వరగా కోలుకోవాలని ఆ రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

వరంగల్ వాయిస్ సినిమా
గురువారం 28, సెప్టెంబర్ 2023
7

# ఎందుకండీ.. ఆయనతో కొట్టించుకోవడం



సుధీర్ బాబు సినిమా 'మామా మశ్చీంద్ర'సినిమా అక్టోబర్ 6 న విడుదలకి సిద్ధం అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. ఇందులో సుధీర్ బాబు మూడు పాత్రలో కనపడనున్నాడు, దీనికి హర్షవర్ధన్ దర్శకుడు. ఈ సినిమాలో సుధీర్ బాబు ఒక ముసలి పాత్రలో కూడా కనపడనున్నాడు. ఈ సినిమా ట్రైలర్ విడుదల వేడుకలో సుధీర్ బాబు మాట్లాడుతూ ఇందులో మూడు పాత్రలకు తెలంగాణ, రాయలసీమ, ఉత్తరాంధ్ర యాసలు మాట్లాడారని చెప్పారు. మూడు పాత్రలకు మూడు ప్రాంతాల యాసతో డబ్బింగ్ తనే చెప్పాను అని చెప్పాడు సుధీర్ బాబు. సుధీర్ బాబు బావ, సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ ట్రైలర్ ని సాంఘీక మాధ్యమంలో విడుదల చేశారు. అతనికి ఈ ట్రైలర్ నచ్చుతుందనే అనుకుంటున్నాను అని చెప్పారు. అలాగే మహేష్ బాబు సినిమాలో ఏదైనా ఒక మంచి పాత్రలో కనిపిస్తారా అని అడిగితే, ఈ సినిమా తరువాత చేస్తాను అని చెప్పారు సుధీర్ బాబు. 'నేను కొన్ని సినిమాలు చేసి అతని సినిమాలలో చేస్తే బాగుంటుంది, లేకపోతే మొదట్లోనే చేసేస్తే కట్నం తీసుకున్నట్టు ఉంటుంది,' అని చెప్పారు సుధీర్ బాబు. మహేష్ బాబు సినిమాలో విలన్ పాత్ర వస్తే చేస్తారా అన్న ప్రశ్నకు, ' ఎందుకండీ ఆయనతో కొట్టించుకోవడం. వద్దు' అని చెప్పారు. మేమిద్దరం ఒకరితో ఒకరు ఇష్టంగా ఉంటాం, కానీ ఇద్దరి మధ్యా ఆ విరోధం అన్నది వద్దు, అందుకే విలన్ గా వద్దు అన్నారు సుధీర్ బాబు.



## ఆస్కార్‌కు అధికారికంగా
# మళయాల చిత్రం
### 2018 సినిమా ఎంపిక చేస్తూ ప్రకటన

'ఆస్కార్ 2024' అవార్డుల కోసం ఇండియా నుంచి మలయాళం చిత్రం '2018' అధికారికంగా ఎంపికైయింది. వచ్చే ఏడాది ప్రదానం చేసే ఆస్కార్ అవార్డుల కోసం బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరిలో '2018' చిత్రాన్ని ఎంపిక చేశారు. ప్రముఖ దర్శకుడు గిరీష్ కాసరవల్లి అధ్యక్షతన 17మంది సభ్యులతో కూడిన ఆస్కార్ కమిటీ, ఆస్కార్ ఎంట్రీ కోసం దరఖాస్తు చేసుకున్న మొత్తం 22 చిత్రాలను కమిటీ వీక్షించిన అనంతరం.. ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ కేటగిరి కోసం '2018' సినిమాను ఎంపిక చేసింది. 2018లో కేరళలో సంభవించిన వరదల ఆధారంగా రూపొందిన ఈ చిత్రంలో టోవినో థామస్ ప్రధాన పాత్ర పోషించారు. జూడ్ ఆంథోనీ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రేక్షకుల గొప్ప భావోద్వేగాన్ని కలిగించింది. వరదల్లో మనమే చిక్కుకుపోయామా అనుకునేంత గొప్పగా దర్శకుడు ఈ చిత్రంలోని సన్నివేశాల్ని మలిచాడు.'ఎవ్రీవన్ ఈజ్ ఎ హీరో' అనేది ఈ సినిమాకి ఉపశీర్షిక. ఆ ట్యాగ్ లైన్ కి తగ్గట్టు ఇందులోని ప్రతి పాత్ర ప్రేక్షకుడి మనసులో ముద్రవేసుకుంది. అటు కమర్షియల్ గానూ ఈ సినిమా పెద్ద విజయం సాధించింది. బాక్సాఫీస్ వద్ద రూ.100కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అత్యున్నత సాంకేతిక నిర్మాణ విలువలతో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పుడు బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరిలో ఆస్కార్ కి పోటీ పడుతుంది.






# వేట మామూలుగా ఉండదు..

మాస్ మహారాజా రవితేజ దర్శకుడు వంశీ , అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు' ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాలలో ఇది కూడా ఒకటి. పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం అక్టోబర్ 20న గ్రాండ్‌గా విడుదలయ్యేందుకు ముస్తాబవుతోంది. ఇప్పటికే విడుదలైన గ్రిప్పింగ్ టీజర్, చార్ట్‌బస్టర్ పాటలతో టైగర్ నేషనల్ వైడ్‌గా హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేస్తుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ చిత్ర ప్రమోషన్స్‌పై దృష్టి పెట్టారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్ విడుదలకు సంబంధించిన అప్‌డేట్‌ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అక్టోబర్ 3న పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్ర ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేయబోతున్నారు. ఈ విషయం తెలుపుతూ ఓ మాసివ్ పోస్టర్‌ని మేకర్స్ వదిలారు. అడవిలో పులిని వేటాడే విధంగా రవితేజ తన ప్రత్యర్థులపై దాడి చేస్తున్నట్లుగా.. ఈ పోస్టర్‌లో రవితేజ కనిపిస్తున్నారు. రవితేజ ఇందులో బీడీ తాగుతూ డాషింగ్‌గా కనిపిస్తున్నారు. ఈ పోస్టర్ చూస్తుంటే అక్టోబర్ 20న టైగర్ వేట మాములుగా ఉండదనేది అర్థమవుతోంది. రవితేజ కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకుంటోన్న చిత్రమిది. ఖచ్చితంగా ఫ్యాన్స్‌కి ఫుల్ మీల్స్‌లా ఉంటుందని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు.జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున ఈ చిత్రం నుంచి ఇప్పటివరకూ రెండు పాటలను విడుదల చేశారు మేకర్స్. రవితేజ సరసన నుపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి ఆర్ మదీ ఐఎస్‌సి సినిమాటోగ్రఫీ, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, శ్రీకాంత్ విస్సా డైలాగ్ రైటర్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. రేణు దేశాయ్, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# జపాన్ ఫిలిమ్ ఫెస్టివల్‌కు సాయిపల్లవి



అందం, అభినయం, డ్యాన్స్.. ఇలా జోనర్ ఏదైనా ఆ పాత్రలో జీవించేసే టాలెంటెడ్ భామల్లో టాప్‌లో ఉంటుంది సాయిపల్లవి. సిల్వర్ స్క్రీన్‌పై అచ్చ తెలుగు అమ్మాయిలా మెరిసిపోతూ ఫిదా సినిమాతో ప్రేక్షకులను ఫిదా చేసింది. మలయాళం, తెలుగు, తమిళ భాషల్లో సినిమాలు చేస్తూ ప్రస్తుతం బిజీగా ఉన్న సాయిపల్లవి బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే.బాలీవుడ్ స్టార్ హీరో అమీర్‌ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ నటిస్తున్న తాజా ప్రాజెక్ట్‌లో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించనుందని మేకర్స్ ఇటీవలే ప్రకటించారు. ప్రేమకథతో తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సునీల్‌పాండే దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ సినిమా షూటింగ్ సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ మూవీ షూటింగ్ జపాన్‌లో జరుగనున్నట్లు తెలుస్తుంది. జపాన్‌లో ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో సపోరో స్నో ఫెస్టివల్ జరుగుతుంది. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు జపాన్‌కు వస్తుంటారు. అయితే ఈ ఫెస్టివల్‌లోనే ఈ మూవీ షూటింగ్‌ను జరపడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

# ఆరు గ్యారెంటీలు కాదు.. ఆరుగురు సీఎంలు

**అధికారం కోసం కాంగ్రెస్ అడ్డదారులు**

**వారికి ఓటు వేస్తే మళ్లీ కరువు, కాటకాలే..**

**ఎవరెన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ కేసీఆర్‌దే**

**మంత్రి హరీష్ రావు**



**వరంగల్ వాయిస్, డోర్నకల్, నర్సంపేట, ములుగు :** కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చేది ఆరు గ్యారెంటీలు కాదు..ఆరుగురు ముఖ్యమంత్రులు మారుతారంటూ సంకేతమని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హెచ్చరించారు. అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారంటూ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ సాధించేంది కేసీఆరే అన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేటతోపాటు ములుగు జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలల శంఖుస్థాపనతోపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గురువారం ప్రత్యేక హెలిక్యాప్టర్ లో విచ్చేసిన హరీష్ రావు కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ నేతలు అధికారం కోసం అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారన్నారు. కాంగ్రెస్ కు జూటా మాటలు చెప్పడం అలవాటుగా మారిందన్నారు. కన్న తల్లికి అన్నం పెట్టలేని వాడు పిన తల్లికి బంగారు గాజులు చేయించినట్లుగా కాంగ్రెస్ వ్యవహార శైలి ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలో కేవలం రూ.600 మాత్రమే పింఛన్ ఇస్తున్న వాళ్లు తెలంగాణలో రూ.4వేలు ఇస్తామంటూ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. మొదాలు వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో రూ.4వేల పింఛన్ ఇస్తేనే తెలంగాణ ప్రజలు నమ్ముతారన్నారు. అరవై సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని పాలించిన కేవలం రెండు మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తే కేవలం తొమ్మిది సంవత్సరాల్లోనే 29 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసుకున్న ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ ది అన్నారు. ఏ రాష్ట్రంలోకూడా జిల్లాకో మెడికల్ కళాశాల లేదన్నారు.

### అందుబాటులోకి వైద్యం..

ఒక్క మెడికల్ కళాశాల రావడంతో చుట్టు పక్కల ప్రాంతాల వారికి వైద్యం అందుబాటులోకి వస్తుందని హరీష్ రావు ప్రకటించారు. నర్సంపేటలోని పాకాల రోడ్డులో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ సమీపంలో రూ.183 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వైద్య కళాశాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. అదే విధంగా రూ.33 కోట్ల వ్యయంతో నిర్మించనున్న క్రిటికల్ కేర్ సెంటర్ కు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని గృహలక్ష్మి అనుమతి పత్రాలు, రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ చేశారు. అనంతరం ములుగు జిల్లాలో పర్యటించి మెడికల్ కాలేజీ, డిగ్రీ కాలేజ్, 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మరిపెడ మండల కేంద్రంలో 100 పడకల ఆస్పత్రికి ఆయన ముఖ్య అతిథి విచ్చేసి శంకుస్థాపన చేశారు.

### రెండు పంటలను నీరు..

మోటార్ నొక్కగానే ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా నీరు అందుతుంది.. రెండు పంటలు పక్కాగా పండిస్తున్నామని, ఆకేరు, మున్నేరు, పాలేరులపై కట్టిన 40 చెక్ డ్యాంల ద్వారా ప్రతి బావిలో నీటిని చెంబుతో ముంచుకొని తీసుకొవచ్చని హరిష్ రావు అన్నారు. తుమ్మ చెట్లు మొలిచిన ఎస్సారెస్పీ డీబీఎం 48 కాలువలో నేడు ఉధృతంగా నీరు ప్రవహిస్తుందన్నారు. కేసీఆర్ అధికారం చేపట్టిన తర్వాత మూడు వేల తండాలు గ్రామపంచాయతీగా మారాయన్నారు. రైతులకు 24 గంటలు కరెంట ఇవ్వడం దండగ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అనడం రైతులోకానికి ఆగ్రహం కలిగించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మూడు గంటల కరెంటుతో పాటు కాలిపోయే మోటర్లు, ఎరువుల కొరత, పంటలు కొనరు, కరువు కాటకాల కాలం వస్తుందన్నారు.

మంత్రి హరీష్ రావు వెంట పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, శాసన మండలి డిప్యూటి చైర్మన్ బండా ప్రకాష్, ఎంపీ మాలోతు కవిత, మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జెడ్పి ఛైర్పర్సన్ గండ్ర జ్యోతి, ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, హరిప్రియ, ఆరూరి రమేష్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ఆరోగ్యశ్రీ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు, టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నున్న రమణ, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనంలో అపశృతి

**అనుమానస్పద స్థితిలో యువకుడి మృతి**



**వరంగల్ వాయిస్, వేలేరు :** అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని పీచర గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. వెంకట శ్రీ స్టోన్ క్రషర్ లో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన రోహిత్ కుమార్ అనే యువకుడు తోటి మిత్రులతో కలిసి వినాయక నిమజ్జనంలో భాగంగా క్రషర్ ఆవరణలో ఉన్న క్వారీలోని నీళ్లలో వినాయకుడిని వేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందినట్లు క్రషర్ యాజమాన్యం చెపుతోంది. కానీ అందులో పనిచేస్తున్న తోటి కార్మికులు మాత్రం స్టోన్ క్రషర్ లో నిన్న రాత్రి మృతుడితో పాటు మరో నలుగురు వ్యక్తులు వినాయకుడిని తీసుకుని క్వారీ గుంత వద్దకు వెళ్లారని కార్మికులు చెపుతుండగా, క్రషర్ యాజమాన్యం మాత్రం ముగ్గురే వెళ్లారని చెపుతున్నారు. మరి నాలుగో వ్యక్తిని యాజమాన్యం ఎందుకు దాచిపెడుతుందన్న అనుమానం కలుగుతోంది. అలాగే యువకుడి మృతదేహంపై ఉన్న గాయాలు పలు అనుమానాలకు తావిస్తోంది. యువకుడి పూర్తి వివరాలు, వయస్సు చెప్పడానికి క్రషర్ యాజమాన్యం నిరాకరిస్తోంది. పోలీసులు కూడా స్థానిక సర్పంచ్ కి, గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా, పంచనామా నిర్వహించకుండానే మృతదేహాన్ని క్రషర్ వాహనంలో తరలించారని తెలిసింది. కాగా విషయం తెలుసుకున్న సర్పంచ్ స్టోన్ క్రషర్ వద్దకు వచ్చి వివరాలు అడగగా సర్పంచ్ ను క్రషర్ యాజమాన్యం లోపలికి వెళ్లనీయలేదు.

# రేపు వరల్డ్ హార్ట్ డే సెలబ్రేషన్స్

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** హనుమకొండలోని డాక్టర్ భగీరథ్ కార్డియాక్ కేర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఈనెల 29 శుక్రవారం రోజున వరల్డ్ హార్ట్ డే సెలబ్రేషన్ సందర్భంగా వరల్డ్ హార్ట్ డే రన్ ను నిర్వహించనున్నారు. హంటర్ రోడ్డులోని భద్రకాళి బండ్ లో ఉదయం 6.30 గంటలకు ప్రారంభమైన రన్ ఉర్సు, కరీమాబాద్ వరకు నిర్వహించనున్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. మనమందరం ఆరోగ్యంగా ఉండాలంటే నడవటం, రన్నింగ్ చేయడం, స్విమ్మింగ్ మొదలగు వ్యాయామాలు చేయడం ముఖ్యమని యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధినేత కన్నె రాజు ( స్విమ్మర్ రాజు) కోరారు.

# ఉర్సు జాగీర్‌లో మేయర్ ప్రార్థనలు





**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** మిలాద్– ఉన్– నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని బల్దియా పరిధిలోని 40 వ డివిజన్ ఉర్సు జాగీర్ లోని ఖమల్ పాషా హవేలీ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య తో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పీఠాధిపతి సయ్యద్ ఏహియ పాషా ఖాద్రీ, డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్ శమీం, ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షుడు సాధిక్, రబ్బానీ పాషా ఖాద్రీ, యాకూబ్ పాషా, సలీం తదితరులు పాల్గొన్నారు. అనంతరం 25 వ డివిజన్ మండిబజార్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై స్వీట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం కమ్యూనిటీకి చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్ల అరెస్టు

**పోలీసుల అదుపులో**

**మైనర్ బాలుడితో సహా ముగ్గురు**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఒడిషా నుంచి హైదరాబాద్ కు గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న దంపతులతో పాటు ఒక మైనర్ బాలుడిని ఇంతేజార్ గంజ్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.4.70లక్షల విలువగల సూమారు 24కిలోల గంజాయితో పాటు మూడు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి వివరాలను వెల్లడిస్తూ బీహర్ రాష్ట్రం సరస్పర్రా జిల్లాకు చెందిన యోగేంద్ర రామ్, వేదవతి దేవి కొద్ది కాలంగా సహజీవనం చేస్తూ స్వగ్రామంలో రోజువారి కూలీ పనులు చేసేవారు. వచ్చే డబ్బులు వీరి అవసరాలకు సరిపోకపోవడంతో సులువుగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇదే సమయంలో బీహర్ రాష్ట్రం ఖట్సే ప్రాంతానికి గంజాయి అక్రమ రావాణా వ్యాపారి అయిన అఖిలేష్ తో పరిచయం అయింది. వీరు మరో మైనర్ బాలుడితో కలిసి ఒడిషా రాష్ట్రంలోని బరంపుర గ్రామ పరిసరాల్లో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసేవారు. అఖిలేష్ సూచనల మేరకు నిందితులు ముగ్గురు రైలులో ప్రయాణికుల మాదిరిగా నటిస్తూ హైదరాబాద్ కు చేరుకొని గంజాయి విక్రయదారుడైన అరవింద్ కు గత కొద్ది కాలంగా అందజేస్తున్నారు. ఇదే రీతిలో బుధవారం 24 కేజీల గంజాయిని పదకొండు చిన్న ప్యాకేట్లుగా తయారు చేసి బ్యాగుల్లో రహస్యంగా భద్రపర్చుకొని ఒడిషా నుంచి హైదరాబాద్ వెళ్ళే రైలులో ఎక్కారు. పోలీసులకు అనుమానం రాకుండా ఉండేందుకుగాను నిందితులు వరంగల్ రైల్వే స్టేషన్ దిగి హైదరాబాద్ కు మరో రైలులో వెళ్ళేందుకు సిద్ధపడ్డారు. రైల్వే స్టేషన్ ముందు అనుమానస్పదంగా తిరుగుతున్నట్లు ఇంతేజార్ గంజ్ పోలీసులకు సమాచారం రావడంతో స్థానిక రైల్వే ప్రెటెక్షన్ పోలీసుల సహకారంతో గంజాయి స్మగ్లర్ల ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకొని బ్యాగులను తనీఖీ చేయగా గంజాయి లభించిందన్నారు. వారిని అరెస్టు చేసి విచారణ నిమిత్తం ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ గంజాయి స్మగర్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇంతేజార్ గంజ్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై కామురెల్లితో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ అభినందించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com